# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

సోమవారం 15-09-2025 పేజీలు : 8


పర్వతగిరి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)

వైద్యులను దేవునితో పోలుస్తారు. అలాంటి వైద్య వృత్తికి కొందరు మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎంపీ) లు మచ్చతెస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని వైద్యం పేరుతో అడ్డంగా దోచుకుంటున్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఆర్ఎంపీలు వైద్యం చేస్తుండగా మరికొందరు సరైన అనుమతులు లేకుండా క్లీనిక్లు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఏకంగా పడకలను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. కానీ ఎండీ, ఎంబీబీఎస్, వైద్యుల తరహాలో వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగావ్యవహరిస్తున్నారు. ఇటీవల గ్రామాల్లో ప్రజలకు చేసిన వైద్యం వికటించి అనారోగ్యం పాలు కావడంతో గ్రామస్తులు ఆర్ఎంపీలను హెచ్చరించినప్పటికీ వారి తీరు మారడం లేదు.

మిగతా 4లో...

# మాతోటైతే దోచుకుంటాం లేదంటే సిఫారస్ చేస్తాం




- ఆర్ఎంపీల ఆగడాలకు చర్యలేవి..?
- చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటో..?
- ఎంబిబిఎస్,ఎండి లను మించిన ఆర్ఎంపీల వైద్యం
- వైద్య అధికారుల కనుసన్నులలో వైద్యం నిర్వహిస్తున్నారా..?
- హెవీ డోస్ మందులులతో ప్రజల పై ప్రయోగం
- ఆర్ఎంపీలపై చర్యలు చేపట్టని జిల్లా వైద్య అధికారులు

## కాంగ్రెస్‌లో చేరలేదని సొసైటీ చైర్మన్ల తొలగింపు..

హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):
కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నెపంతో సొసైటీ చైర్మన్లను తొలగించడం దుర్మార్గపు చర్య అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజక వర్గంలోని పలువురు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు నెల 14వ తేదీన ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గ పదవి కాలం పొడిగించిన రోజు నుండే ఇతర పార్టీలకు చెందిన చైర్మన్లను కాంగ్రెస్ పార్టీలో చేరాలని అధికార పార్టీ నాయకులు, అధికారులు ఒత్తిడి తెచ్చిన పార్టీ మారని చైర్మన్లను పొంతనలేని సాకులతో తొలగించడం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు.

మిగతా 2లో...





## మాజీ ఎమ్మెల్యే విమర్శలు బాధ్యత రాహిత్యం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

8లో..

# మహిళలు, పిల్లలకు మెరుగైన ఆరోగ్య సేవలకై
# స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్

**ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు : జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**జనగామ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :** జిల్లాలో 'స్వస్త్ నారీ, సశక్త్ పరివార్ అభియాన్' కార్యక్రమాన్ని పకడ్బందిగా అమలు చేయాలని అధికారులను ఆదేశించినట్లుగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెరుగైన ఆరోగ్య సంరక్షణ సేవల ద్వారా మహిళలు, పిల్లలకు సాధికారత కల్పించే లక్ష్యంతో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం ఈ నెల 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతుందని ఇందులో భాగంగా ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి వీటి ద్వారా మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణ అవసరాలను తీర్చడానికి ప్రత్యేకంగా రూపొందించిన ముఖ్యమైన సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమ కీలక అంశాలు, కార్యకలాపాలు

**(ఏఏఎం లు) ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు)**

పిహెచ్సి లు, సిహెచ్సి లు, జిల్లా ఆసుపత్రులు, వైద్య కళాశాలలు ప్రైవేట్ రంగ ఆసుపత్రులు/క్లినిక్‌ల లో మహిళల కోసం ఆరోగ్య శిబిరాల ఏర్పాటు. అందించే సేవలు స్క్రీనింగ్: అధిక రక్తపోటు, మధుమేహం, రక్తహీనత, టిబి, నోటి/రొమ్ము/గర్భాశయ క్యాన్సర్ సికిల్ సెల్ మరియు తలసేమియా స్క్రీనింగ్ (ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో) స్పెషలిస్ట్ సేవలు: గైనే, కన్ను, ఈఎన్ టి, చర్మం, మానసిక ఆరోగ్యం, దంతవైద్యం తల్లి మరియు పిల్లల సంరక్షణ: ఏఎన్ సి తనిఖీలు పిల్లలకు రోగనిరోధకత ఎంసిపి కార్డుల పంపిణీ అవగాహన, ప్రవర్తన మార్పు సెషన్‌లు ఋతు పరిశుభ్రత కౌమారదశ %�De% తల్లి పోషణ వంట నూనె వినియోగం తగ్గింపు (10 శాతం) వెల్నెస్, న్యూట్రిషన్ కౌన్సెలింగ్ కమ్యూనిటీ స్థాయిలో ఐఈసి/బిసిసి కార్యకలాపాలు నిక్షయ్ మిత్ర నమోదు డ్రైవ్ టిబి రోగులను దత్తత తీసుకోవడాన్ని ప్రోత్సహించడం "నిక్షయ్ మిత్రాస్"లో నమోదు కోసం నా భారత్ వాలంటీర్లను సమీకరించడంమెగా రక్తదాన కార్యక్రమం ఎన్ విబిడిడి ల్ : 1 అక్టోబర్ రక్తదానం లక్ష్యం: దేశవ్యాప్తంగా 1 లక్ష యూనిట్ల రక్తం సేకరణ ప్రైవేట్ రంగం భాగస్వామ్యం ప్రైవేట్ ఆసుపత్రులు, క్లినిక్‌లు, ల్యాబ్‌లను భాగస్వామ్యం పోషన్ మాహ్‌తో కన్వర్జెన్స్ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ పరిధిలోని అన్ని అంగన్‌వాడీలలో డబ్ల్యూసిడి నేతృత్వంలోని పోషకాహార ప్రయత్నాలతో సమకాలీకరించడం తల్లులు, పిల్లలు, యుక్తవయస్కుల పోషకాహారాన్ని సంయుక్తంగా పరిష్కరించడం స్వస్త్ నారిలో భాగంగా, సశక్త్ పరివార్ అభియాన్ శిబిరాలు జిల్లా అంతటా నిర్వహించడం జరుగుతుందని, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రధాన ఆరోగ్య కేంద్రాలలో మహిళలు, పిల్లల నిర్దిష్ట అవసరాలపై దృష్టి సారించి, అన్ని అంగన్‌వాడీలలో పోషణ్ మాహ్ వేడుకలతో పాటు ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తాయని కలెక్టర్ తెలిపారు.

## మాజీ మంత్రి ఎర్రబెల్లి రైతుల పక్షాన ధర్నా చేస్తే
# కాంగ్రెస్ రాష్ట్ర నాయకులకు భయం ఎందుకు.. ?

**బిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు**

**రాయపర్తి బస్టాండ్ కు రండి ధర్నాలో ఎవరు పాల్గొన్నారో ఆధారాలతో సహా చూపిస్తాం..**

**మొన్నటి వరకు దయన్నతో తిరిగిన నాయకులు నేడు మచ్చ లేని దయన్నను విమర్శిస్తుంటే, ప్రజలు నవ్వుకుంటున్నారు..**



**రాయపర్తి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి**
మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు శుక్రవారం రాయపర్తి మండల కేంద్రంలో రైతుల పక్షాన వారికి మద్దతుగా ధర్నాలో పాల్గొనీ ధర్నా చేస్తే. కాంగ్రెస్ పార్టీ నాయకులకుభయమెందుకు...? అని బి ఆర్ ఎస్ మండల పార్టీ ముఖ్య నాయకులు ఎద్దేవా చేశారు.ఆది వారం వరంగల్ జిల్లా రాయపర్తి బీ ఆర్ ఎస్ మండల పార్టీ కార్యాలయము లో ఏర్పాటు చేసిన పత్రిక విలేకరుల సమావేశం లో మండల పార్టీ ముఖ్య నాయకులు మాట్లాడుతూ శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్రిక విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో చేసిన రైతు ధర్నా కార్యక్రమం లో రైతులు ఎవ్వరు పాల్గొనలేదు అని అన్న నాయకులకు మేము ఆధారాలతో సహా ఇస్తున్నాం ఎలా మాట్లాడిల్లో అ మాటకు కట్టుపడి రాయపర్తి బస్టాండ్ ఆవరణలో ముక్కు నేలకు రాస్తా అన్నారు ఎవరు వస్తారు మీరు వస్తారా, మీ ఎమ్మెల్యే ని పంపిస్తారో చెప్పండి. ఒక్కసారి మా దయన్న రైతుల పక్షాన ధర్నా చేస్తే ఎందుకు మీ రాష్ట్ర పార్టీ కి భయం..? మొన్నటి వరకు దయన్న తోని ఉన్న నాయకులు ఈ రోజు దయన్న విమర్శిస్తుంటే ప్రజలు చూసి నవ్వుకుంటున్నారు అన్నారు.ఈ విలేకరుల సమావేశం లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, రాయపర్తి గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్,రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపీటీసీ ఐత రామ్ చందర్, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, మండల పార్టీ నాయకులు చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, లేతకుల రంగా రెడ్డి, పెద్దగోళ్ళ రాజు, చిలువేరు సాయి గౌడ్, గజావెల్లి ప్రసాద్, చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, చెడుపాక కుమార్, చందు లక్ష్మన్, మైస వెంకటేశం, ఉబ్బని మధు, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ హెచ్ఆర్సి మండల ప్రధానకార్యదర్శిగా
## బొల్లబోయిన రాజేందర్ యాదవ్

**సంగెం,సెప్టెంబర్14(ప్రజాజ్యోతి):**
మండలంలోని ఆశాలపల్లి గ్రామానికి చెందిన బొల్లబోయిన రాజేందర్ ను ఎన్ హెచ్ఆర్సి మండల ప్రధాన కార్యదర్శిగా నియమించామని రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా బొల్లబోయిన రాజేందర్ మాట్లాడుతూ...నా నియమకానికి సహకరించినటువంటి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య వరంగల్ జిల్లా అధ్యక్షులు మెరుగు రాంబాబు,జిల్లా ప్రధాన కార్యదర్శి సంగం రమేష్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఉచ్చత శ్రీకాంత్,విసంపెల్లి నగేష్,నెహ్రూ నాయక్,గ్రేటర్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కోమండ్ల శ్రీనివాస్,హనుమకొండ జిల్లా అధ్యక్షులు బండి సదానందం,జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన మహేష్, పరకాల మండల అధ్యక్షులు రత్న ప్రశాంత్,ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన రాజు,సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు




## రేవంత్ పాలనా వైఫల్యం కారణంగానే
# యూరియా పై రైతులకు ఇబ్బందులు

**బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నూనె అనిల్**

**రాయపర్తి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి**



తెలంగాణ లో ఎరువుల సరఫరా విషయంలో కేంద్రం ఎలాంటి వివక్ష లేకుండా సరఫరా చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నేతలు అసత్యాలు ప్రచారం చేస్తున్నారు అని బీజేపీ రాయపర్తి మండల అధ్యక్షుడు నూనె అనిల్ యాదవ్ పత్రికా ప్రకటన తెలిపారు.కేంద్ర ప్రభుత్వం అవసరానికి మించి యూరియా సరఫరా చేస్తుంటే రేవంత్ రెడ్డి సర్కారు పాలనా వైఫల్యం కారణంగానే యూరియా సరఫరా విషయంలో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతున్నారు అని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ చేతకాని తనం వల్ల కేంద్రం నుండి వచ్చిన యూరియా నిల్వలు సరియైన విధంగా పంపిణీ చేయకపోవడం వల్ల కృత్రిమ కొరత ఏర్పడింది అని,రైతులకు అందాల్సిన యూరియా ను అధికారం అండతో కాంగ్రెస్ నేతలు రాత్రికి రాత్రే లారీలకు లారీలు బ్లాక్ మార్కెట్ కు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు అని తెలిపారు.నియోజక వర్గంలో రోజుల తరబడి రైతులు యూరియా కోసం క్యూ లైన్లో ఉంటూ తీవ్ర ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే యశస్విని రెడ్డి కనీసం స్పందించక పోవడం బాధాకరం అని, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అసమర్థత వల్లే నియోజకవర్గ రైతులు యూరియా అందక పంటలు నష్ట పోయే దుస్థితి నెలకొంది కేంద్ర ప్రభుత్వంపై ఆసత్యప్రచారాలు మానుకోవాలని కేంద్ర నిధులతో పబ్బం గడుపుతున్న రాష్ట్ర ప్రభుత్వం సొమ్ము ఒకరిది సోకు ఒకరిది అనే విధంగా వ్యవహరిస్తుందని అన్నారు ఈ ప్రభుత్వం పేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో కూడా కేంద్ర ప్రభుత్వ వాటాన్ని ప్రజలకు తెలియజేయకుండా అబద్ధాలు ఆడుతుందని స్థానిక రాయపర్తి మండల కేంద్రంలో నిర్మిస్తున్నటువంటి నూతన గోదాం కూడా కేంద్ర ప్రభుత్వం సహకారంతోటే నిర్వహిస్తుంది అది ఏది కూడా కేంద్ర ప్రభుత్వం నిధులతో చేస్తున్నామని ఎక్కడ చెప్పకుండా ఆసత్య ప్రచారాలు చేస్తున్నారు స్థానిక కాంగ్రెస్ నేతలు బీజేపీ పార్టీ పై నెపం వేస్తూ అబద్ధాలు చెబుతూ రాజకీయ పబ్బం గడుపుతున్నారు అని , కాంగ్రెస్ పార్టీ కి రైతుల ఉసురు తాకి రేవంత్ సర్కార్ కుప్ప కూలి పోవడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.ప్రధాని నరేంద్ర మోడీ గారు రైతు పక్ష పాతి అని,రైతుల సంక్షేమం కోసం లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రైతుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు చిత్తశుద్ధితో పని చేస్తున్నారు అని తెలిపారు.

# 1996-97 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..



**సంగెం,సెప్టెంబర్14(ప్రజాజ్యోతి):**
మండలంలోని బొల్లికుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఆదివారం1996-97 సంవత్సరం పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.29 సంవత్సరాల క్రితం చదువుకున్న విద్యార్థులు అందరూ కలిసి ఈ ఆత్మీయ సమ్మేళనంతో కలుసుకోవడం చాలా సంతోషంతో సంబరపడుతూ సందడి చేశారు.ముందుగా వారికి విద్యానందించిన గురువులందరినీ స్టేజి పైకి ఆహ్వానించి ఘనంగా సత్కరించి,వారికి జ్ఞాపికను అందజేశారు.వారి యొక్క ఆశీర్వాదాన్ని తీసుకున్నారు.కొందరు విద్యార్థులు మాట్లాడుతూ మా గురువులను నేర్పిన సంస్కారాన్ని మేము ఇప్పటికీ పాటిస్తున్నాము చెప్పారు. ఈ పాఠశాలలో చదువుకునే రోజుల్లో వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ చాలా సంబరపడ్డారు.వారితోని చదువుకుని స్వర్గస్తులైన బాల్యమిత్రులు గుర్తుచేసుకొని ఒక నిమిషం మౌనం పాటించడం నివాళు లర్పించడం జరిగింది.అనంతరం మిత్రులందరికీ కలిసి లంచ్, మధ్యాహ్నం భోజనం చేసుకొని ఒకరినొకరు పలకరించుకుంటూ తిన్నారు. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన వారు రామకృష్ణ, ఆర్.ప్రవీణ్,పి ప్రవీణ్,మల్లయ్య, అనిత,సరిత, సుమలత, రజనీ కాంత్,కుమారస్వామి,శ్రీనివాస్,తోటి మిత్రులందరు పాల్గొన్నారు.

# తెలంగాణ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐకే

**రైతాంగ సాయుధ పోరాట యోధుల్ని మరిచి హిందు ముస్లింల పేరుతో బిజెపి రాద్ధాంతం**

**సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శితక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు**

**నర్సంపేటలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు**



నర్సంపేట/ప్రజాజ్యోతి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట సర్వ హక్కులు సిపిఐ పార్టీకే దక్కుతాయని, దానికి పేటెంట్ తామేనని, ఎర్రజెండా నీడలోనే సాయుధ పోరాటం జరిగిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు ఆదివారం నర్సంపేట లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి,అక్కడనుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ జరిపి అనంతరం జరిగిన సభకు సిపిఐ నర్సంపేట మండల కార్యదర్శి అయిత యాకయ్య అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శితక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరగడానికి అనేక కారణాలు ఉన్నాయన్నారు. ఆనాడు ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ. లేదని, నైజాం మూకలు చెలరేగి ప్రజల్ని చిత్రహింసలకు గురి చేసేవారన్నారు. ఈ క్రమంలోనే ఆంధ్రమహాసభ ఏర్పడి విరోచిత పోరాటాలు చేస్తూ 10లక్షల ఎకరాల భూముల్ని ప్రజలకు పంచడం జరిగిందన్నారు. ప్రపంచంలో ఎక్కడా ఇంతటి ఘన పోరాటం జరగలేదని, ఇంత పెద్దమొత్తంలో భూముల పంపిణీ జరగలేదన్నారు. దేశానికి స్వాతంత్రం వచ్చినా తెలంగాణకు స్వాతంత్ర్యం రాలేదని, తెలంగాణతో పాటు కర్ణాటకలోని మూడు, మహారాష్ట్రలోని ఐదు జిల్లాలతో కలిసి తెలంగాణ హైదరాబాద్ సంస్థానం ఉండేదన్నారు. నాడు నైజాం నవాబు చేతిలో ఉండగా ప్రత్యేక దేశంగా ప్రకటించుకునే ప్రయత్నం జరిగిందన్నారు.రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి, సోయాబుల్లాఖాన్ వంటి అనేక మంది పోరాటం ఫలితంగా హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం హిందువులుకు వ్యతిరేకంగా జరిగిందని బిజెపి దొంగ మాటలు మాట్లాడుతుందన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న బందగీ, సోయాబుల్లాగాన్ లాంటి వారు ముస్లింలే కదా అని అన్నారు. అసలు బిజెపి ఆనవాళ్లు అప్పుడేమైనా ఉన్నాయా అని ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లో స్మృతి వనం ఏర్పాటు చేయాలని పోరాట యోధుల విగ్రహాలు ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని, పాఠ్యపుస్తకాల్లో తెలంగాణ సాయుధ పోరాట చరిత్ర లిఖించాలని డిమాండ్ చేశారు. పాలకుల తీరు మారనందున సామాజిక, ప్రజా తెలంగాణ కోసం మరో పోరాటానికి యువత సిద్ధంగా ఉండాలని, హిందు, ముస్లిం తగాదాలు పెట్టే వికృత ఆగడాలను ఎదిరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలోజిల్లా కార్యదర్శి ఎస్ కె బాష్ మియా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పంజాలరమేష్, నాయకులు మియాపురం గోవర్ధన్,పాలక కవిత,పిట్టల సతీష్ గడ్డం, నాగరాజు,ఇల్లందుల సాంబయ్య,అక్కపెల్లి రమేష్, గుంపల మునీశ్వరుడు,గడ్డం యాకయ్య,దండుగుల అశోక్, వద్లకొండ యశోద, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాల నిర్మాణం

**తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం గూర్చి మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదు**

**ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**



నర్సంపేట/ప్రజాజ్యోతి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం ప్రపంచ చరిత్రలో మరపురాని ఘట్టమని, రైతాంగ సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను నిర్మిస్తామని ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు దుగ్గొండి మండలం గిర్నిబావి జి ఆర్ బి ఫంక్షన్ హాల్లో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలోతెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ముందుగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరులు అసెంబ్లీ టైగర్ మద్దికాయల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చిత్రపటాలకు సమావేశం పూలమాలవేసి నివాళి అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 1946 మొదలుకొని 1951 వరకు కొనసాగిందని, ఈ పోరాటంలో కమ్యూనిస్టులు నిజాం సర్కార్ కు మరియు నిజాం కు తొత్తులుగా ఉన్న రజాకార్లకు, దేశ్ ముఖ్, మరియు భూస్వాముల ఆగడాలకు వ్యతిరేకంగా జరిగిన వీరోచిత పోరాటంలో అసెంబ్లీ టైగర్ మద్దికాయాల ఓంకార్, భీమిరెడ్డి నరసింహారెడ్డి చేసిన పోరాటం బావి తరాలకు ఆదర్శనీయమని, నేటి యువత అలాంటి గొప్ప కమ్యూనిస్టు ల చరిత్రను తెలుసుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఫలితంగా నిరంకుశ పాలన నుండి సుమారు మూడువేల గ్రామాలు విముక్తిని పొంది కమ్యూనిస్టుల పాలనలోకి వచ్చాయని, అదేవిధంగా నాలుగు వేల 500 మంది అమరులు అయ్యారని, వారి త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రజలకు నిజాం నిరంకుశ పాలన నుండి విముక్తి కలిగిందని అన్నారు. రైతాంగ సాయుధ పోరాటంలో కమ్యూనిస్టులు త్యాగాలు చేస్తే, సాయుధ పోరాటంతో ఎలాంటి సంబంధం లేని బిజెపి నాయకులు రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన కొట్లాటగా మాట్లాడడం వారి రాజకీయ అవగాహన లేమికి నిదర్శనమని, సాయుధ పోరాటం గురించి మాట్లాడి నైతిక హక్కు వారికి లేదని అన్నారు. సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారానికి జరిగే ఉద్యమాలలో ప్రజలను పెద్ద మొత్తంలో భాగస్వామ్యం చేయడానికి పార్టీ కార్యకర్తలు పోనుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబ బాపురావు, వంగల రాగసుధ, కన్నం వెంకన్న, మండల కార్యదర్శులు సంగతి మల్లికార్జున్, దామ సాంబయ్య, కలకోట్ల యాదగిరి,గాజుల వెంకటయ్య, డివిజన్ కమిటీ సభ్యులు గటికె జమున, తడుక కౌసల్య, గీసపాక కొమురయ్య, బుడిమే సురేందర్, బత్తిని కుమారస్వామి,అనుముల రమేష్, సొల్లేటి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

## కాత్రపల్లిలో స్వామి వివేకానంద యూత్ తన కమిటీ ఎన్నిక



రాయపర్తి సెప్టెంబర్ 14 ప్రజాజ్యోతి

వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కాత్రపల్లి గ్రామంలో ఆదివారం వివేకానంద యూత్ నూతన కమిటీను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నా స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు గా యూత్ వ్యవస్థాపక అధ్యక్షులు డా.ముద్రబోయిన శ్రీనివాస్ సమక్షంలో ప్రతీ సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా గణపతి నవరాత్రుల అనంతరం స్వామి వివేకానంద యూత్ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాత కమిటీకి వీడ్కోలు చెబుతూ కొత్త కమిటీ నీ స్వాగతిస్తూ కమిటీకి సన్మానం చేయడం జరిగింది. వ్యవస్థాపక అధ్యక్షులు గా డా. ముద్రబోయిన శ్రీనివాస్ అధ్యక్షులు చెనబోయిన కుమార్ ఉపాధ్యక్షులు కత్తి సుధాకర్ ప్రధాన కార్యదర్శి కుతాటి కృష్ణమూర్తి కోశాధికారి కత్తి రవిఉత్సవ కమిటి సభ్యులు చెనబోయిన మధు,శ్యామ్,మహేష్ శ్రీనివాస్ మామిండ్ల పరమేష్ సిరికొండ సురేష్ కొత్తపల్లి ఉదయ్ కిరణ్ బెల్లి నాగరాజు,బెల్లి సురేష్ ఈ కార్యక్రమంలో యూత్ మాజీ అధ్యక్షులు చెనబోయిన సారయ్య, కత్తి రాజు, చెనబోయిన దిలీప్ యూత్ సభ్యులు రాజు,విజయ్, రాజు, ఉప్పలయ్య,రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి హార్ధిక సహాయం

పర్వతగిరి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)



వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన దుండి సారంగపాణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తనతోపాటు 1988- 89 బ్యాచ్ 10 వ తరగతి క్లాస్ మెంట్లు ఆదివారం రోజు వారి కుటుంబ సభ్యులకు రంగు జనార్ధన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. హనుమకొండ ఆర్ డి కళాశాల ప్రిన్సిపాల్ బి మల్లేశం 1 క్వింటా బియ్యం అందజేశారు. క్లాస్ మెంట్లంతా కలిసి ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో బరిగల వెంకన్న, చీదురు తిరుపతి వెంపటి నరేందర్, సముద్రాల శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, సూర్యనారాయణ , రవీందర్, బాసాని సంజీవ, వద్లకొండ శ్రీనివాస్, బక్కి సంజీవ, రంగు జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి ఖుషికను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

నల్లబెల్లి /సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి):




నర్సంపేట్ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి. ఆదివారం నల్లబెల్లి మండలంలోని లేంకాలపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ యువనేత మామిళ్లపల్లి రాజశేఖర్ కుమార్తె ఖుషిక మొదటి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నారిని ఆశీర్వదించి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొత్తపల్లి అశోక్, మాజీ సర్పంచ్ చేరాలు, శంకర్. మాజీ ఎంపిటిసి రత్నాకర్, గుమ్మడి వేణు, వైనాల మధు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మామిళ్లపల్లి రాజు, నాయకులు కుమారస్వామి, కస్తూరి రవీందర్, చందర్ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# మాతోటైతే దోచుకుంటాం..
# లేదంటే సిఫారసు చేస్తాం..

- ఆర్ఎంపీల ఆగడాలకు చర్యలేవి..?
- చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం ఏమిటో..?
- ఎంబిబిఎస్,ఎండి లను మించిన ఆర్ఎంపీల వైద్యం
- వైద్య అధికారుల కనుసన్నులలో వైద్యం నిర్వహిస్తున్నారా..?
- హెవీ డోస్ మందులులతో ప్రజల పై ప్రయోగం
- ఆర్ఎంపీలపై చర్యలు చేపట్టని జిల్లా వైద్య అధికారులు




పర్వతగిరి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)
వైద్యులను దేవునితో పోలుస్తారు. అలాంటి వైద్య వృత్తికి కొందరు మెడికల్ ప్రాక్టీషనర్స్ (ఆర్ఎంపీ) లు మచ్చతెస్తున్నారు. ప్రథమ చికిత్స చేయాల్సిన ఆర్ఎంపీలు ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని వైద్యం పేరుతో అడ్డంగా దోచుకుంటున్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని నిబంధనలకు విరుద్ధంగా కొందరు ఆర్ఎంపీలు వైద్యం చేస్తుండగా మరికొందరు సరైన అనుమతులు లేకుండా క్లీనిక్లు నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా ఏకంగా పడకలను ఏర్పాటు చేసి రోగుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. నిబంధనల ప్రకారం ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చేయాలి. కానీ ఎండీ, ఎంబీబీఎస్, వైద్యుల తరహాలో వైద్యం చేస్తూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇటీవల గ్రామాల్లో ప్రజలకు చేసిన వైద్యం వికటించి అనారోగ్యం పాలు కావడంతో గ్రామస్తులు ఆర్ఎంపీలను హెచ్చరించినప్పటికీ వారి తీరు మారడం లేదు.

**నిబంధనలకు విరుద్ధంగా ఆర్ఎంపీల వైద్య సేవలు..**

మండలంలో దాదాపు 50మందికి పైగా ఆర్ఎంపీలు ఉన్నారు. వీరు ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలి. ప్రథమ చికిత్స కేంద్రానికి ఎలాంటి పేరు పెట్టకూడదు. అతని పేరు కూడా డాక్టర్ అని రాసుకోకూడదు. కట్లు కట్టడం, సెలెన్ ఎక్కించడం, ఇంజక్షన్లు వేయడం చేయకూడదు. గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు వైద్య చికిత్సలు చేయకూడదు. రక్త పరీక్షలు చేయడానికి ల్యాబ్, చికిత్స కోసం పడకలు ఏర్పాటు చేయకూడదు. అలాగే షుగరు, రక్తపరీక్షలతోపాటు స్కానింగ్ తీసుకోవాలని ఎలాంటి సిఫారసులు చేయకూడదు. కానీ వీటన్నింటికి విరుద్ధంగా ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని కొందరు ఆర్ఎంపీలు వైద్యం పేరుతో దోచుకుంటున్నారు.

**నిరుపేదలను అడ్డంగా దోచుకుంటున్న ఆర్ఎంపీలు..**

ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా వైద్య సేవలందిస్తున్నారు. వర్ష కాలం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో, తండాల్లో ప్రజలకు టైఫాయిడ్, మలేరియా, డెంగీ, ఇతర వ్యాధుల బారిన పడుతున్న సమయంలో ఆర్ఎంపీలు వైద్యం చేస్తున్నారు. ఇటీవల కొందరు పట్టణ ప్రాంతాల్లోని పలు ప్రైవేటు ఆసుపత్రుల్లో కొంత కాలంగా పనిచేసిన వ్యక్తులు తర్వాత గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలుగా అవతారం ఎత్తుతున్నారు. అరకొర వైద్యం చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. అలాగే రక్తమూత్ర పరీక్షలు చేయించుకోవాలని ల్యాబ్ టెక్నిషియన్లతో పర్సంటేజీలు మాట్లాడుకుని రోగులను దోచుకుంటున్నారు. జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులతో కుమ్మక్కై రోగులను రెఫర్ చేస్తూ బిల్లులో 20 శాతం నుంచి 30 శాతం వరకు కమీషన్లు తీసుకుంటున్నారు. ఆర్ఎంపీల తతంగం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులకు తెలిసి కూడా చర్యలు తీసుకోకపోవడం ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండల ప్రజలు మండిపడుతున్నారు. అర్హతకు మించి వైద్యం అందించవద్దని హెచ్చరించినప్పటికీ కొందరు ఆర్ఎంపీల తీరులో మార్పు రాలేదని తెలిపారు.

**చర్యలు చేపట్టని జిల్లా వైద్య శాఖ..**

జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పలు ఆర్ఎంపి ప్రథమ చికిత్స కేంద్రాలపై దాడులు నిర్వహిస్తామని మండలంలోని కొందరు ఆర్ఎంపీలు అధిక మొత్తంలో డోసులు వాడుతున్నట్టు గుర్తించి నివేదిక తయారుచేసి జిల్లా అధికారులకు పంపిస్తామని జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని, ఆర్ఎంపీలు కేవలం ఫస్ట్ఎయిడ్ మాత్రమే చేయాలి. ఆర్ఎంపీలు నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందించవద్దని హెచ్చరిస్తామని, ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వైద్యం అందిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. ఆర్ఎంపీలు నిబంధనల ప్రకారం ప్రజలకు వైద్య సేవలు అందించాలని తెలిపిన వైద్య అధికారులు జిల్లా వైద్య శాఖకు సంబంధించిన అధికారులు నివేదిక ప్రకారం చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యమేమిటో అంతు చిక్కడం లేదు. స్థానిక ఆర్ఎంపీ వైద్యులు, జిల్లా వైద్య అధికారుల కనుసన్నులలో వైద్యం నిర్వహిస్తున్నారా? లేకపోతే చర్యలు చేపట్టకపోవడంలో ఆంతర్యం డబ్బు బలమా? లేక రాజకీయ బలమా? అన్నది అర్థం కానీ పరిస్థితి నెలకొంది.

**సిఫారసు చేస్తాం..**

కార్పొరేటర్ హాస్పిటల్స్ కి సంబంధించిన యాజమాన్యం వాళ్ళ పిఆర్ఓ లను ప్రత్యక్షంగా ఆర్ఎంపీల దగ్గరికి పంపించి మా ఆసుపత్రికి సిఫార్సు చేయమని ఇక్కడ వాళ్లకు సంబంధించిన హాస్పిటల్ పేషెంట్ అడ్మిట్ సంబంధించిన, పరీక్షలకు సంబంధించిన పేపర్లు ఇచ్చి పోవడం జరుగుతుంది. అందులో స్థానిక ఆర్ఎంపి సంతకం పెట్టి పంపిన చొ అక్కడ పేషంట్ కి జరిగిన పరీక్షలకు సంబంధించిన చికిత్సకు పూర్తి బిల్లులో 30 నుండి 40% కమీషన్ల రూపంలో ఆర్ఎంపీ లకి ఇంటి వద్దకే యాజమాన్యానికి సంబంధించిన పి ఆర్ ఓ లు ముడుపులు ఇస్తున్నారని , దీనికి తోడుగా అనేక ఫార్మసీ ఏజెన్సీలు జనరిక్ మందులను ఎమ్మార్పీ రేట్లకి అమ్ముతున్నారా అని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలాంటి అక్రమాలకు పాల్పడకుండా తగిన చర్యలు జిల్లా అధికారులు తీసుకొని తక్షణమే నివారించాలని మండల ప్రజలు వేడుకుంటున్నారు.

## మరణించిన వారి కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొండేటి

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 14. (ప్రజాజ్యోతి).**



వర్ధన్నపేట నియోజకవర్గం లోని పంతిని గ్రామంలో లో ఇటీవల ధాంసాని వెంకటయ్య గారు అనారోగ్యం తో మృతిచేందగా వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించిన అనంతరం అదే గ్రామానికి చెందిన మాజీ కాంగ్రెస్ నాయకులు మిత్రులు ఉప్పునుతుల సమ్మయ్య గారి తల్లి లక్ష్మి. వరంగల్ 18 వ డివిజన్ క్రిస్టియన్ కాలనీలో వస్కుల ప్రసంగి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఫైర్ బి ఆనంద్ గారి తండ్రి ఇటీవల అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మరణించగా వారి కుటుంబాలను కలిసి వారిని పరామర్శించిన లివర్ధన్నపేట మాజీ శాసనసభ్యులు, మాజీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, మాజీ రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ వారితో జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు పూలపాక మార్టిన్ లూథర్, బీజేపీ నాయకులు ఖాన్నయ్య, మధు, బొడ్డు రాకేష్, ప్రవీణ్, నాగరాజు, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోగొట్టుకున్న డబ్బులు అప్పగించిన మిల్స్ కాలనీ పోలీసులు



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):**
నిర్మల్ జిల్లా భైంసా కు చెందిన మహమ్మద్ అఫ్సర్ అను వ్యక్తి ఈ నెల 13వ తేదీ శనివారం రోజున ఓ సెకండ్ హ్యాండ్ వాహనం కొనడానికి వరంగల్ కు వచ్చాడు. హైదరాబాద్ నుండి మడికొండ కు వచ్చి అక్కడ ఓ ఆటో కన్సల్టెన్సీ లో కలిసి అక్కడ చూసిన వాహనం నచ్చక అక్కడ నుండి ఆటోలో రంగశాయిపేట ఆర్టీవో ఆఫీసు దగ్గర గల సెకండ్ హ్యాండ్ వాహనాలు అమ్మే కన్సల్టెన్సీ వ్యక్తి దగ్గరికి వచ్చాడు. ఆటోలో తన వెంట తెచ్చుకున్న నగదు బ్యాగ్ ను మరిచి ఆటో దిగి నేరుగా తను కొనాలనుకున్న వాహనం దగ్గరికి వెళ్ళి చాలా సేపు పరిశీలించాడు. తరువాత తేరుకున్న అఫ్సర్ తన వెంట తెచ్చుకున్న డబ్బు బ్యాగ్ ను ఆటోలో మర్చిపోయానని అందులో రూ. 3,00,000/- లు ఉన్నాయని లబోదిబోమన్నాడు. విషయాన్ని ఆజంజహి మిల్స్ కాలనీ పోలీసు స్టేషన్ నందు తెలుపగ స్పందించిన ఇన్స్పెక్టర్ బొల్లం రమేష్ వెంటనే ఎస్ఐ శ్రవణ్ కి చెప్పి విచారణ జరుపమని ఆదేశించాడు. ఎస్ఐ శ్రవణ్, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ జంపాల నాగేశ్వరరావుతో కలిసి ఫిర్యాదుదారు ప్రయాణించిన ప్రాంతంలో మున్సిపాలిటీ కి సంబందించిన సీసీ టీవీ కెమెరాలను పరిశీలించి అట్టి ఆటో డ్రైవర్ ఆచూకీ కనుగొన్నారు. ఖాజీపేట కు చెందిన ఆటో డ్రైవరు మహమ్మద్ యాసీన్ ను సంప్రదించి డబ్బులు రికవరీ చేయడం జరిగింది. ఆదివారం పోలీస్ స్టేషన్ లో అట్టి డబ్బులను మహమ్మద్ అఫ్సర్ కు అందజేశారు. ఫిర్యాదు చేసిన వెంటనే స్పందించి పోయాయనుకున్న డబ్బులు తిరిగి అప్పగించినందుకు ఫిర్యాదుదారుడు ఆజంజహి మిల్స్ కాలనీ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపాడు. అలాగే ఆటోలో మర్చిపోయిన డబ్బులను తిరిగి అప్పగించిన ఆటో డ్రైవర్ను అభినందించారు.

## వర్ధన్నపేట టౌన్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే నాగరాజు

**వర్ధన్నపేట. సెప్టెంబర్ 14. (ప్రజాజ్యోతి).**





వర్ధన్నపేట టౌన్ లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ని ఆకస్మికంగా తనిఖీ చేపట్టి హాస్పిటల్ డాక్టర్లు నర్సులు సిబ్బంది హాజరు పట్టికను పరిశీలిం చగా విధులు నిర్వహించాల్సిన డాక్టర్లు చాలా వరకు లేకపోవడంపై వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు. ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివారం సాయంత్రం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా ఆయన, రోగులకు సరిపడా వైద్యులు అందుబాటులో లేకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. డ్యూటీలో ఉండాల్సిన డాక్టర్ల కంటే కేవలం ఇద్దరు డాక్టర్లు కనిపించకపోవడంతో, ఆయన జిల్లా ఆరోగ్య శాఖ అధికారులకు ఫోన్ చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ ఘటనపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆకస్మిక పర్యటనతో ఆసుపత్రి సిబ్బందిలో కలవరం మొదలైంది. ఈ సందర్భంగా ఆసుపత్రిని మొత్తం కలియ తిరిగి రోగులకు స్వయంగా పరామర్శించి వారికి అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అకాల వర్షాలకు విష జ్వరాలకు గురైతున్న సందర్భంగా ఆస్పత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. అనంతరం డాక్టర్లను ఆసుపత్రి కి అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నా లేవా అని అడిగి తెలుసుకున్నారు. లేకుండే ఏమి ఏమి మౌలిక సదుపాయాలు లికిత పూర్వకంగా నా దృష్టికి తీసుకురావాలనీ ఎమ్మెల్యే నాగరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు దసరా ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా గండ్రకోట కుమార్



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో 2 అక్టోబర్ 2025 దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో నిర్వహించనున్న దసరా ఉత్సవాల అధ్యక్షుడిగా గండ్రకొండ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం ఉదయం ములుగు బొడ్రాయి ప్రాంగణంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కమిటీ సభ్యుల ఎన్నిక జరిగింది. గత 24 సంవత్సరాలుగా ములుగు జిల్లా కేంద్రంలో విజయ దశమి పర్వదినం సందర్భంగా నిర్వహిస్తున్న రావణాసురవధ కార్యక్రమం ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 2న నిర్వహిస్తామని నూతన కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఈ కమిటీకి ఉపాధ్యక్షులుగా రాసమల్ల శివాజీ,ఓడ రాజు గౌడ్, గాదం దేవేందర్,ఆబ్బు నరేందర్ రెడ్డి,మారబోయిన సంపత్,అనుముల సురేష్, గుండెబోయిన రమేష్, ఎలుకతుర్తి శ్రీహరిలు ఎన్నిక గాక ప్రధాన కార్యదర్శిగా గందె రాజు,కార్యదర్శులుగా లకావత్ రాజు కుమార్, జరుపుల పవన్,నూనె శ్రీనాథ్ ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శిగా రాయంచు నాగరాజు,బైకాని రాజశేఖర్.కుక్కల నాగరాజు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్ గా పాద్య కుమార్. కోశాధికారిగా మాదరి జనార్ధన్,సహకోశాధికారిగా పాద్య చంటి,కార్యవర్గ సభ్యులుగా మేడుదుల మమన్,భూమ నరేష్, బోనాల శ్రీనాథ్,లావుడియా రమేష్,శీలమంతుల నరసింహచారి,కోడిపాక మహేందర్,తమ్మిశెట్టి అరుణ్,దేవనూరి జయ ప్రకాష్ ఎన్నికయ్యారు. మీడియా ఇంచార్జిగా గుగ్గిళ్ళ సృజన్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా సంస్కృతి సాంప్రదాయాల మేళవింపుతో ఘనంగా నిర్వహిస్తామని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.ఇంకా ఎవరైనా ఔత్సాహికులు కమిటని సంప్రదించాలని గండ్రకోట కుమార్ కోరారు.

## నేటి వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయ

# ముట్టడిని విజయవంతం చేయండి

**- ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి, వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపూర్ తహసిల్దార్ కార్యాలయం ముందు మహాధర్నా ముట్టడి కార్యక్రమాన్ని వికలాంగులు చేయూత పెన్షన్ దారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంఎస్పీ ములుగు జిల్లా కార్యదర్శి,వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ పిలుపునిచ్చారు. ఆదివారం ములుగు జిల్లావెంకటాపూర్ మండలకేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాడపాక శ్యామ్ మాదిగ మాట్లాడుతూ..గత 22 నెలలుగా పెన్షన్ల పెంపు కోసం ఎదురుచూస్తున్న వికలాంగులు,వృద్ధులు, వితంతువులు ఇతర పెన్షన్ దారులకు మొండి చెయ్యి చూపిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు.2023 ఎన్నికల సందర్భంగా పెన్షన్ దారుల ఓట్లను దండుకోవాలనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి తాము అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే వికలాంగులకు రూ.6000/- వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళలతో పాటు ఇతర పెన్షన్ దారుల పెన్షన్ రూ.4000/- పెంచుతామని హామీ ఇచ్చారు.రేవంత్ రెడ్డిని నమ్మి ఓట్లేసిన పెన్షన్ దారులను ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్న తరువాత నేటికి పెన్షన్లు పెంచకుండా మోసంచేశారని అన్నారు.భూస్వాములకు రైతుబంధు,రైతు రుణమాఫీ చేస్తున్న రేవంత్ ప్రభుత్వం అత్యంత పేదలు,ఏఆధారం లేని వారైనా వికలాంగులు వృద్ధులు వితంతువుల పెన్షన్ ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు.ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేని రేవంత్ రెడ్డి అసమర్థ ముఖ్యమంత్రిగా మిగిలి పోయే ప్రమాదముందని అన్నారు.ఇప్పటికే మంద కృష్ణ మాదిగ పలుసార్లు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా కూడా చలనం లేదని అన్నారు.అందుకే ఇక ప్రత్యక్ష పోరాటంలోకి పెన్షన్ దారులు వచ్చారని అన్నారు.ఎంఎస్పీ జిల్లా కార్యదర్శి,వెంకటాపూర్ మండల ఇంచార్జి కాడపాక శ్యామ్ మాదిగ ఆధ్వర్యంలో ఈనెల15న తెలంగాణరాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో తహశీల్దార్ కార్యాలయాల ముట్టడి చేపడతామని అన్నారు. అలాగే ఈనెల 20న అన్ని గ్రామ పంచాయితీల వద్ద మహాదీక్షలు చేపడతామని అన్నారు.ఈ కార్యాచరణను పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం పెన్షన్లు పెంచాలని,అలాగే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.

# కరీమాబాద్‌లో బిజెపి సేవాపక్షం ఉత్సవాలపై సమావేశం



**వరంగల్ సిటీ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** సెప్టెంబర్ 17న దేశ ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సేవా పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు వరంగల్ జిల్లా కో- కన్వీనర్ కర్నె రవీందర్ తెలిపారు. ఆదివారం బీజేపీ కరీమాబాద్ మండలం అధ్యక్షులు బోరిగం నాగరాజు ఆధ్వర్యంలో సేవా పక్షం కార్యక్రమాలపై సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి నాయకులు వన్నాల వెంకటరమణ హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 17న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా విరివిగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. రక్తదానం, స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, దీన్ దయాల్ కి నివాళులర్పించడం వంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు ఆకుతోట రాజు, రాధారపు మహేష్, మందాడి సందీప్, ఆకుతోట కిరణ్, మీరుపెల్లి దేవేందర్, స్వరూప, మాడిశెట్టి లావణ్య, మద్దూరి లలిత మరియు మండల బిజెపి కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకున్న మిత్రులు

**పర్వతగిరి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)**



పర్వతగిరి మండలం దౌలత్ నగర్ గ్రామానికి చెందిన వీరమళ్ళ యాకయ్య భార్య వీరమళ్ళ లచ్చమ్మ ఇటీవలే స్వర్గస్తులుకాగా ఆదివారం రోజు వారి దశదిన కర్మలో పాల్గొని వారి కుమారులు వీరమళ్ళ రాము, వీరమళ్ళ నర్సయ్య, వారి కుమార్తెలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కిలోల బియ్యం బస్తాని అందించారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సెల్ అధ్యక్షులు బందెల వెంకన్న , దౌలత్ నగర్ గ్రామం పార్టీ అధ్యక్షులు కత్తుల వెంకన్న , కాంగ్రెస్ నాయకులు పోకల శంకర్, ఆడెపు కుమారస్వామి, కత్తుల వెంకన్న,ధోనికి శివ,మహమ్మద్ సర్వర్, చీమల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## వేల్పుల రాజయ్య కుటుంబానికి పరామర్శ

**ఆత్మకూర్,సెప్టెంబర్14(ప్రజాజ్యోతి):**



మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన రాజయ్య కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటానని మాజీ సర్పంచ్ సావూరే కమల రాజేశ్వర్ రావు అన్నారు.ఆదివారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించి భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాక్స్ డైరెక్టర్ లకిడే శివరామయ్య,ఒర్రె అనిల్,ఎలుకటి రవి,వేల్పుల సురేష్,నవిండ్ల రాజ్ కుమార్,మానవ హక్కుల మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల గణేష్,అన్నం నాగరాజు,ఎలుకటి విజయ్ ఎలుకటి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## నియోజకవర్గ అభివృద్ధి పనులపై సుడిగాలి పర్యటనలో తరిగొప్పుల యువ నాయకుల భాగస్వామ్యం

**తరిగొప్పుల సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి):**



జనగాం జిల్లా కాంగ్రెస్ ఇన్చార్జి మాజి ఎమ్మెల్యే కొమ్మూరు ప్రతాప్‌రెడ్డి సుడిగాలి పర్యటనలో తరిగొప్పుల మండల యువ నాయకుడు బైకని బాలరాజు యాదవ్‌తో పాటు అంక్సాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు చిన్న ముత్తి యాదయ్య, గ్రామ ఉపాధ్యక్షులు బట్టు మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు నాగపురి సదానందం, మాదాసు బిక్షపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నేతలు మాట్లాడుతూప్రతాప్‌రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని, ప్రజలకు మరిన్ని సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

# నల్లబెల్లి గౌడ సంఘం అధ్యక్షుడి గా సట్ల రమేష్



**నల్లబెల్లి /సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి):** నల్లబెల్లి మండల కేంద్రం గ్రామ గౌడ సంఘం అధ్యక్ష కార్యవర్గ కమిటీ ఎన్నిక సుద్దాల ఆనందం ఆధ్వర్యంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షుడు సట్ల రమేష్. ఉపాధ్యక్షుడు కోటగిరి లక్ష్మణ్. ప్రధాన కార్యదర్శి తడుక రమేష్ ( భీమ్). కోశాధికారి నాగపురి రమేష్. కార్యవర్గ సభ్యులుగా గాదేగోని శ్రీధర్.నాతి రాజేందర్, పేరుమాండ్ల శ్రీనివాస్ (కోటి).నాతి వినయ్. దిండు దేవేందర్.ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు నల్లబెల్లి గ్రామ గౌడ కుల సంఘానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాజయ్య దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ నాయకులు

**- కమీషన్ల రాజయ్య ఖబర్దార్. కడియం శ్రీహరి మీద తప్పుడు వాఖ్యలు చేస్తే నాలుకలు కోస్తాం**

**- జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు**



**రఘునాథపల్లి, సెప్టెంబర్ 14(ప్రజాజ్యోతి)**
రఘునాథపల్లి మండల కేంద్రంలోని అండర్ పాస్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టి రాజయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మేకల నరేందర్ మాట్లాడుతూ నిన్నటి రోజున తాటికొండ రాజయ్య కడియం శ్రీహరి మీద ఇష్టం వచ్చిన వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు కడియం శ్రీహరి నా భూతో నా భవిష్యత్ అనే విధంగా స్టేషన్ ఘనపూర్ నియోజక వర్గంలో అభివృద్ధి 1000 కోట్లతో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ప్రతి సారి రాజయ్యకు కడియం శ్రీహరి ని తలుచుకోనిది నిద్ర పట్టడం లేదు అన్నారు. రాజయ్య నీ గురించి మాట్లాడాలంటే మాకు సిగ్గేస్తుంది మాజీ ఉప ముఖ్యమంత్రి పదవి ఎందుకు తీసేసారో అడగు నీ అధిష్టానాన్ని అడిగావా, వైద్య శాఖ మంత్రి పదవి ఎందుకు తీసేసారో అడిగావా అని ప్రశ్నించరు.నీ నీచమైన చరిత్ర గురించి నియోజక వర్గంలోని ప్రతి గడపకు తెలుసు అని అన్నారు.ఇకనైనా ఒళ్ళు దగ్గర పెట్టుకుని మాట్లాడితే మంచిది అని ఎద్దేవా చేసారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు లింగాల జగదీష్ చంద్ర రెడ్డి, మండల అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, మాజీ జెడ్పిటిసి బొల్లం అజయ్ (మణికంఠ), కాంగ్రెస్ జిల్లా నాయకులు కొయ్యడ ప్రభాకర్, గాదె మహేందర్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ ఎండి బాష్మియా, మైనార్టీ సెల్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే నాగరాజు




**హసన్ పర్తి, సెప్టెంబర్-14(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండల పరిధిలోని మడిపల్లి గ్రామానికి చెందిన పాటి ఆరిఫ్ గౌడ్ తండ్రి పాటి మొగిలి గౌడ్ అనారోగ్యంతో మృతి చెందగా నేడు వారి నివాసానికి వెళ్లి ఆయన భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.అనంతరం అదే గ్రామానికి చెందిన గనబోయిన ఎల్లయ్య ఇటీవల పాముకాటు గురై మృతి చెందగా వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. తదనతరం జయగిరి గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కొత్తకొండ సుభాష్ గౌడ్ తల్లి ఉపేంద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అదే గ్రామానికి చెందిన సఫాయి కార్మికుడు రేణుకుంట్ల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా నేడు వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట హన్మకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకట్రాం నరసింహారెడ్డి, ఆత్మకూర్ ఏఎంసి వైస్ చైర్మన్ తంగెళ్ళపల్లి తిరుపతి, హసన్ పర్తి మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ బిల్లా ఉదయ్ కుమార్ రెడ్డి, డైరెక్టర్ పల్లె దయాకర్ మాజీ సర్పంచ్ చిర్ర సుమలత – విజయ్, గ్రామ పార్టీ అధ్యక్షులు మాచర్ల మహేందర్, రామంచ ప్రభాకర్, మండల, గ్రామ స్థాయి నాయకులు తోకల లక్ష్మారెడ్డి, మేడిపల్లి మదన్ గౌడ్, బండ రత్నాకర్ రెడ్డి, పేసరు శ్రీనివాస్ రెడ్డి, వట్టి శ్రీనివాస్ రెడ్డి, చిలువేరు రమేష్, గొర్రె కిరణ్, కేతపాక భగత్, రామంచ ఐలయ్య, అశోక్, సౌరం చరణ్, క్రాంతి, గణేష్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు

**మహాత్ముడు చూపిన శాంతి, అహింస,మార్గాలు సమాజానికి అత్యంత అవసరం**

**గాంధీ గ్లోబల్ ఫెడరేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే నాగరాజును ముఖ్య అతిథిగా ఆహ్వానం**




**హన్మకొండ, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)**
హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మా గాంధీ జీవిత తత్వాలు, ఆచరణాత్మక మార్గదర్శనం ప్రస్తుత తరం యువతకు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహించబడుతున్న "లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన" కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు, టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నమిండ్ల శ్రీనివాస్ హన్మకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గాంధీ గ్లోబల్ ఫెడరేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే నాగరాజు అక్టోబర్ 10 నుండి 13 వరకు హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరగనున్న మహాత్మా గాంధీ జాతీయ సుస్థిర విజ్ఞాన సదస్సు,స్వదేశీ మేళా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ:"మహాత్ముడు చూపిన శాంతి, అహింస, స్వదేశీ మార్గాలు ఈ రోజుల్లో సమాజానికి అత్యంత అవసరం. యువతకు గాంధీ సిద్ధాంతాలను చేరవేయడానికి ఇలాంటి ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు బహుళంగా నిర్వహించాలి. లక్ష గాంధీ విగ్రహాల ప్రదర్శన ఒక సాంస్కృతిక విప్లవం. గాంధీ బాటలో నడిచి శాంతి, అహింసతో సమాజాన్ని ముందుకు తీసుకెళ్లాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ రాజేందర్ రెడ్డి, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# అంతిమయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి/ సెప్టెంబర్ 14( ప్రజాజ్యోతి):**
వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రుద్రగూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు మంద రాజిరెడ్డి తల్లి మంద కొంరమ్మ అనారోగ్యంతో ఆదివారం ఉదయం మృతిచెందారు. ఆమె భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించి అంతిమయాత్రలో పాల్గొన్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ బానోతు సారంగపాణి, గ్రామ పార్టీ అధ్యక్షుడు మురాల ప్రతాప్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ నూనావత్ దేవా, మాజీ వైస్ ఎంపీపీ గందె శ్రీనివాస్ గుప్తా, క్లస్టర్ ఇంచార్జ్ ఇంగ్లి శివాజి, డైరెక్టర్ మంద రాజిరెడ్డి, లింగా రెడ్డి మొగిలి, జేయపాల్, పాణి, కేశవా రెడ్డి. అదేవిధంగా బంధువులు, శ్రేయోభిలాషులు, మండల-గ్రామ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలందరూ అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.

# ఇంటింటికి త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథాల ప్రచారం

**ప్రబోధా సేవ సమితి హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో**




**భీమదేవరపల్లి సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)**
సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం పూర్వపు భీమదేవరపల్లి మండలం కట్కూరు గ్రామంలో ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక హుజురాబాద్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో త్రైత సిద్ధాంత భగవద్గీత వాటి అనుబంధ గ్రంథాలను ఇంటింటికి పరిచయం చేసి పంపిణీ చేయడం జరిగింది. త్రైత సిద్ధాంత ఆదికర్త శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల వారి దివ్య ఆశీస్సులతో భగవద్గీత గ్రంథాల ప్రచార కార్యక్రమం లో గ్రామంలోని భక్తులకు దైవ గ్రంథాలను చూపిస్తూ గ్రంథాలను కొనుక్కొని అందులో ఉన్న జ్ఞానాన్ని తెలుసుకోవాలని తెలియజేస్తూ శ్రీకృష్ణ భగవానుడి కి పల్లకి ఊరేగింపు కార్యక్రమాన్ని చేయాలి అనే సందేశాన్ని అందించారు. దేవుడు అవతరించి మనిషిగా జన్మిస్తే ఆయనే భగవంతుడు. అలాంటి దైవస్వరూపుడు శ్రీకృష్ణుడు. ఆయననే పరమాత్మగా, దైవంగా అందరూ గుర్తించాలి. ప్రతి ఒక్కరూ దైవ జ్ఞానం తెలుసుకొని ఆచరించాలి. అదే మోక్షానికి దారి చూపుతుంఈ ప్రచారం ద్వారా గ్రామ ప్రజల్లో భక్తి, ఆధ్యాత్మికత, దైవ జ్ఞానం పెంపొందించడమే లక్ష్యమని నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవాసమితి ఇందూ జ్ఞాన వేదిక హుజురాబాద్ శాఖ అధ్యక్షులు బాణాల రవీందర్ రెడ్డి, సభ్యులు శ్రీరామోజు సతీష్ చారి,రావుల తిరుపతి చారి,రమేష్ చారి,రాహుల్ చారి, శ్రావణ్ చారి, అభిరామ్ చారి, సిద్ధార్థ్ చారి, గోపికృష్ణ, సంతోష్, కుమారస్వామి, జ్యోతి, శ్రీదేవి, సరిత, ఆశ్రిత, రాధిక, చంద్రమ్మ, ప్రియాంక, అద్వితీయ, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి వనవిహార్ పార్కు వద్ద సీతాఫలాల సందడి

**- సరసమైన ధరలలో నాణ్యమైన సీతాఫలం - ప్రకృతి ప్రసాదం,పచ్చని గుట్టల సీతాఫలం**



**ఎల్కతుర్తి సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ఎల్కతుర్తి మండల కేంద్రం వనవిహార్ సమీపంలో ఈ సీజన్‌లో మొత్తం సీతాఫలాల వాసనతో కమ్ముకుంది. చుట్టుపక్కల గ్రామాల రైతులు పర్వత గుట్టల నుండి సేకరించిన ఈ రసభరిత పండ్లను బుట్టల్లో పెట్టుకుని మండల కేంద్రానికి వచ్చి విక్రయిస్తున్నారు.(వర్షాకాలం మొదలైన ప్పటి నుండి గుట్టలపై విస్తారంగా కాసిన సీతాఫలాలు, ఇప్పుడిప్పుడే రైతుల బుట్టలలో నింపుకుని మార్కెట్‌కి వస్తున్నాయి. ఎలాంటి ఎరువులు, మందులు వాడకుండా సహజ సిద్ధంగా పండిన ఈ పండ్లు రైతులకు అదనపు ఆదాయ వనరుగా మారుతున్నాయి. పెద్ద ఎత్తున సాగు లేకపోయినా, గుట్టలపై సహజంగా పుట్టే ఈ పండ్లు రైతు కుటుంబాలకు చిన్నదైన స్థిరమైన ఆదాయం అందిస్తున్నాయి.ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎల్కతుర్తి కేంద్రం సీతాఫలాల సందడి.. తక్కువ ధరలోనే రసభరితమైన పండ్లు లభిస్తుండటంతో స్థానిక ప్రజలు మాత్రమే కాకుండా సమీప గ్రామాల వారు కూడా విస్తారంగా కొనుగోలు చేస్తున్నారు. "ఇంత రుచికరమైన సీతాఫలం దొరకడం చాలా అరుదు" అని కొనుగోలు దారులు చెబుతున్నారు. దూరప్రాంతాలకు వెళ్ళే వాహనదారులు, గ్రామస్తులు మాత్రమే కాకుండా, వరంగల్, హన్మకొండ, హుజురాబాద్, సిద్దిపేట వంటి ప్రాంతాలకు వెళ్ళే వారుకూడా ఈ సీతాఫలాలను బల్క్‌లో కొనుగోలు చేసి తీసుకెళ్తున్నారు. సహజమైన రుచి, నిల్వ ఉండే గుణం కారణంగా డిమాండ్ పెరుగుతోంది.ఈ సీతాఫలాలు తిన్నవాళ్లు మళ్లీ మళ్లీ వచ్చి కొనుక్కుపోతున్నారు. గుట్టలపై సహజంగా పండినవే కావడం వల్ల రుచి వేరుగా ఉంటుంది. మార్కెట్‌లో పెట్టగానే అమ్ముడైపోతున్నాయి" అని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ప్రకృతి ఇచ్చిన వరప్రసాదాన్ని సద్వినియోగం చేసుకుంటూ రైతులు చిన్నతరహా ఆదాయం సంపాదిస్తుంటే, వినియోగదారులు స్వచ్ఛమైన పండ్లను తినే అదృష్టం పొందుతున్నారు. ఈ విధంగా ఎల్కతుర్తి మండల కేంద్రం ఈ సీజన్‌లో సీతాఫలాల సందడిగా ఉందని రైతులు ప్రజలు తెలియచేస్తున్నారు.

# సమాజ అభివృద్ధి శాస్త్రీయ దృక్పథం పెంపుతోనే సాధ్యం

**సమాజాన్ని ప్రగతీ పధంలోనడిపించాలి ఆచార్య మల్లికార్జున రెడ్డి**

**జన విజ్ఞాన వేదిక జిల్లా కమిటీ ఐదవ వార్షిక సదస్సు కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన**



**హన్మకొండ సెప్టెంబర్-14(ప్రజాజ్యోతి)** సమాజంలో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం ద్వారా మాత్రమే మూఢనమ్మకాలను నిర్మూలించి సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించవచ్చని కాకతీయ విశ్వవిద్యాలయం గ్రాంట్స్ కమిషన్ యూనిట్ కోఆర్డినేటర్ ఆచార్య మల్లికార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సుబేదారిలోని విశ్వవిద్యాలయ న్యాయ కళాశాలలో జన విజ్ఞాన వేదిక హన్మకొండ జిల్లా కమిటీ ఐదవ వార్షిక సదస్సు కాజీపేట పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ప్రారంభ సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సహజ వనరులను శాస్త్రీయ పద్ధతుల్లో వినియోగిస్తేనే సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. నీటి కొరతను అధిగమించేందుకు వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, చెరువుల అనుసంధాన వ్యవస్థ ద్వారా భూగర్భజలాల స్థాయిని పెంచి వ్యవసాయాభివృద్ధికి దోహదం చేయవచ్చన్నారు. ప్లీనరీ సెషన్‌లో అర్థశాస్త్ర ఆచార్యుడు అందె సత్యం మాట్లాడుతూ పారిశ్రామిక విప్లవం ఫలితంగానే అనేక దేశాల ఉత్పాదకత గణనీయంగా పెరిగిందని, అది శాస్త్రీయ ఆవిష్కరణల శక్తి అని వివరించారు. మర్రి యాదవ రెడ్డి, డాక్టర్ సుదర్శన్ రెడ్డి, ఆచార్య కృష్ణానంద్, ఆచార్య లక్ష్మారెడ్డి తదితరులు ప్రసంగించారు. ప్రధాన కార్యదర్శి బిక్షపతి సంవత్సర కాల కార్యకలాపాల నివేదికను, పరికిపండ్ల వేణు ఆర్థిక నివేదికను ప్రవేశపెట్టగా, సదస్సు వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. జిల్లాలోని 14 మండలాల ప్రతినిధులు హాజరై తమ మండలాల నివేదికలను సమర్పించారు. సదస్సులో ముఖ్య తీర్మానాలు ఆమోదించబడ్డాయి. వాటిలో మూఢనమ్మకాల నిర్మూలన చట్టం తక్షణమే అమలులోకి రావాలి, రామప్ప దేవాలయానికి సమీపంలో జరుగుతున్న పీవీ నరసింహారావు ఓపెన్ కాస్ట్ మైనింగ్‌ను వెంటనే నిలిపివేయాలి, ధర్మసాగర్ ఇనుపరాతి గట్టు అటవీ ప్రాంతాన్ని రిజర్వ్ ప్రాజెక్టుగా ప్రకటించాలి, రాంపూర్ డంప్‌యార్డ్ సమస్యలను పరిష్కరించాలి వంటి అంశాలు ఉన్నాయి.కూన మొగిలి, మైస ఎర్రన్న, బౌరిశెట్టి వెంకటేశ్వర్ల ఆలపించిన చైతన్య గీతాలు పాల్గొన్న వారిని ఆలోచింపజేశాయి. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు శ్రీనాథ్, ఆచార్య ఆంజనేయులు, డాక్టర్ రాములు,ఉమామహేశ్వరరావు, శ్రవణ్ కుమార్, ధర్మ ప్రకాష్, ప్రభాకరాచారి, శ్రీనివాస్, అశోక్, సుమలత, వందన, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనలు నడపరాదు

**తనిఖీలు చేసిన ఎల్కతుర్తి పోలీసులు**



**ఎల్కతుర్తి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)** ఎల్కతుర్తి మండలం సూరారం నేషనల్ హైవే రోడ్డు పెట్రోల్ పంపు వద్ద ఆదివారం సాయంత్రం 6 గంటల నుండి ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ ఉభేదుల్లా ఆధ్వర్యంలో విస్తృతంగా వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోడ్డు భద్రత, ప్రజా రక్షణ దృష్ట్యా పత్రాలు లేని వాహనాలు, లైసెన్స్ లేని డ్రైవర్లు, అలాగే మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై ప్రత్యేకంగా తనిఖీలు చేపట్టారు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా ఎఎస్ఐ ఉభేదుల్లా మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడమే లక్ష్యంగా నిరంతరం వాహన తనిఖీలు చేపడుతున్నాం. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే తమకూ, సమాజానికీ భద్రత ఉంటుంది అని తెలిపారు.ఈ తనిఖీల్లో పోలీసు సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.

## భజన మండలి సభ్యులకు చీరల పంపిణి



**దామెర, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** దామెర మండలం సింగరాజుపల్లి గ్రామానికి చెందిన పద్మావతి భజన మండలి సభ్యులకు కాంగ్రెస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కచ్చకాయాల అరుణ రవీందర్ దంపతులు చీరలు పంపిణి చేశారు. కాంగ్రెస్ మండల మహిళా ఉపాధ్యక్షురాలు కచ్చకాయాల అరుణ రవీందర్ దంపతుల సౌజన్యంతో భజన మండలి సభ్యులకు చీరలు అందించారు. భజన మండలి మహిళా సభ్యులు తిరుపతి, శ్రీశైలం తదితర ఆలయాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. భజన మండలి సభ్యులు ఆలయాల్లో సేవలు అందిస్తూ పలువురి ఆధారాభిమానాలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో వారి సేవలు గుర్తించి చీరల పంపిణి చేశారు. ఈ సందర్భంగా భజన మండలి సభ్యులు అరుణ దంపతులకు కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరలేదని సొసైటీ చైర్మన్ల తొలగింపు..

**మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**



**హనుమకొండ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ పార్టీలో చేరలేదని నెపంతో సొసైటీ చైర్మన్లను తొలగించడం దుర్మార్గపు చర్య అని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.ఆదివారం హనుమకొండలోని వారి నివాసంలో నియోజకవర్గంలోని పలువురు ప్రాథమిక సహకార సంఘం చైర్మన్లతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు నెల 14వ తేదీన ప్రాథమిక సహకార సంఘాల పాలకవర్గ పదవి కాలం పొడిగించిన రోజు నుండే ఇతర పార్టీలకు చెందిన చైర్మన్లను కాంగ్రెస్ పార్టీలో చేరాలని అధికార పార్టీ నాయకులు, అధికారులు ఒత్తిడి తెచ్చిన పార్టీ మారని చైర్మన్లను పొంతనలేని సాకులతో తొలగించడం ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు.ఎన్నికల ప్రచారంలో 2 లక్షల వరకు రుణాలు తీసుకున్న రైతులు ఎవ్వరు చెల్లించద్దని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రుణాలు మాఫీ చేస్తామని ప్రగల్బాలు పలికిన సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రైతులు రుణాలు చెల్లించకుండా ఉన్నారు.ఇప్పుడు అదే సొసైటీ పాలకర్గంలో 2 లక్షలలోపు అప్పు ఉన్న సభ్యులను రుణాలు బాకీ ఉన్నారని తొలగించడం విడ్డురంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎంత మంది రైతులకు రుణాలు మంజూరు చేశారో తెలపాలని అన్నారు. దమ్ముంటే ఇప్పుడున్న పాలకవర్గాలను రద్దు చేసి ఎన్నికలకు వెళ్లాలని సవాలు విసిరారు.అధికార పార్టీ నాయకుల మెప్పుకోసం అధికారులు పాలవర్గాలను బెదిరింపులకు పాల్పడడం సబబు కాదన్నారు. ఎన్నికల్లో గెలిచే సత్తాలేకనే పార్టీ మారాలని ఒత్తిడి చేస్తున్నారని అన్నారు.ఓటమి భయంతోనే ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఎన్నికలు నిర్వహించే దమ్ములేదు. వ్యవసాయానికి సరిపడా యూరియా అందివ్వలేని చేతకాని ఈ ప్రభుత్వానికి రైతుల ఉసురు తాకడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘాల చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీ పాలకమండలి సభ్యుడిగా సుదర్శన్ వేణు నియామకం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):**
తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పాలకమండలి సభ్యుడిగా టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్ సుదర్శన్ వేణు నియమితులయ్యారు. ఇది ఆయనకు రెండవసారి లభించిన అవకాశం. ఈ నియామకంతో టీటీడీ ట్రస్ట్ బోర్డులో ఆయన కుటుంబానికి ఉన్న అనుబంధం మరింత బలపడింది. సుదర్శన్ వేణుతో పాటు ఆయన తండ్రి వేణు శ్రీనివాసన్, ఆయన భార్య తారా వేణు కూడా సభ్యులుగా కొనసాగుతున్నారు. ఇటీవలి కాలంలో సుదర్శన్ వేణు టీవీఎస్ మోటార్ కంపెనీ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించగా, ఇప్పుడు టీటీడీ పాలకమండలిలో ఆయన చేరిక ప్రత్యేక ప్రాధాన్యతను సంతరించుకుంది. భారతీయ బహుళజాతి తయారీ సంస్థగా టీవీఎస్ మోటార్ ఎదుగుదలకు వేణు కుటుంబం అందిస్తున్న నిరంతర నాయకత్వం ఈ నియామకంతో మరోసారి ప్రతిబింబితమైంది ఆయన అన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాగుర్ల



**ఆత్మకూరు, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):**
హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గం ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు శీరంశెట్టి సుమన్ తండ్రి (కీ.శే) నరసింహారాములు (75) ఇటీవల మృతిచెందగా వారి ఇంటి కి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు, హనుమకొండ జిల్లా ఫర్టిలైజర్ అసోసియేషన్ ఆర్గనైజర్ సెక్రెటరీ గోలి రాజేందర్ రెడ్డి, ఆత్మకూరు మండలం ఫర్టిలైజర్ అసోసియేషన్ అధ్యక్షులు రవితేజ ఆత్మకూరు మండల ఫర్టిలైజర్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హర్షం కుమార్ , రాము, సూర్య ప్రకాష్, రజనీకాంత్, కుమార్, రాజ,కుమార్, శ్రావణ్, జూపాక భాస్కర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మాజీ జడ్పీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రేవూరి



**పరకాల, సెప్టెంబర్ 14, (ప్రజాజ్యోతి):**
పరకాల మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన పరకాల మాజీ జడ్పీటీసీ కీ శే సిలివేరు మొగిలి అనారోగ్యంతో మృతిచెందగా, వారి కుటుంబాన్నిపరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పరామర్శించారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మాజీ ఎమ్మెల్యే విమర్శలు బాధ్యత రాహిత్యం

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**పరకాల, సెప్టెంబర్ 14, (ప్రజా జ్యోతి):**
పరకాల బీఆర్ఎస్ మాజీ చల్లా ధర్మరెడ్డి అభివృద్ధి ముసుగులో దోచుకుతినారనీ, ప్రజలపై మాట్లాడే నైతిక హక్కు లేదని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి విమర్శించారు. ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి వ్యాఖ్యలు నిరాధారమని, రైతులపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు.యూరియా కొరతపై బీఆర్ఎస్ అవాస్తవాలు ప్రచారం చేస్తోందని, ఇప్పటికే 14,500 మెట్రిక్ టన్నుల యూరియా వచ్చిందన్నారు. పాత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న హాస్పిటల్ బిల్లులు, బకాయిలు చెల్లించిందీ తమ ప్రభుత్వమేన



న్నారు. పరకాలను విద్యా, పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేస్తామన్నారు. కేంద్రంపై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని తెలిపారు.

# వేయిస్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో నవరాత్రి ఉత్సవాలు

### ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

**హన్మకొండ 14 సెప్టెంబర్ (ప్రజాజ్యోతి).**
చారిత్రక రుద్రేశ్వర స్వామి వేయి స్తంభాల దేవాలయంలో ఈనెల 22వ తేదీ నుండి అక్టోబర్ రెండవ తేదీ వరకు జరిగే నవరాత్రి ఉత్సవాలు మహా వైభవంగా నిర్వర్తించడానికి ఏర్పాట్లను స్థానిక పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కేంద్ర పురావస్తుశాఖ సి ఎ అజిత్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు బత్తిని శ్రీనివాస్ జీవీఎస్ శ్రీనివాస్ చారి తోటా పవన్ ఆలయ ఈవో డి అనిల్ కుమార్ ట్రాఫిక్ సిఐ సితారెడ్డి హన్మకొండ సిఐ మచ్చ శివ కుమార్ తో కలిసి ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించారు కేంద్ర పురావస్తూ శాఖ అధికారితో ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని ఇది పెద్ద ఉత్సవం అని దీనికి ఎలాంటి అడ్డంకులు కలిగించకుండా పండుగలకు సహకరించాలని ఈ దసరా ఉత్సవాలకు లక్షలాదిమంది భక్తులు తరలి వస్తారని నందీశ్వరుని పక్కన అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన ఉంటుందని అమ్మవారి ముందు భాగంలో హొమాధి కార్యక్రమాలు ఉంటాయని దేవాలయం ముందు భాగంలో సంస్కృతి



కార్యక్రమాలకు ప్రత్యేక స్టేజి ఉంటుందని అన్నదానానికి కూడా ప్రత్యేక ఏర్పాటు చేస్తామని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు విద్యుత్ అలంకరణ పెద్ద ఎత్తున చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు గంగు ఉపేందర్ శర్మ సిబ్బంది మధుకర్ రామకృష్ణ పాల్గొన్నారు.

# పీఏసీఎస్ పాలక వర్గంపై కక్ష సాధింపు చర్యలు సరి కాదు

### - డైరెక్టర్లు అందరు సామాన్య రైతులే - పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు



**దామెర, సెప్టెంబరు 14 (ప్రజాజ్యోతి):**
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్–పెద్దాపూర్) పాలక వర్గంపై అధికార కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కక్ష సాధింపు చర్యలు సరి కాదని పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు తీవ్రంగా ఖండించారు. దామెర మండలంలోని ఊరుగొండ గ్రామంలో కొనసాగుతున్న పీఏసీఎస్ (పెద్దాపూర్) పాలక వర్గం తీసుకున్న రుణాలు బకాయి పడిన కారణంగా రద్దు చేస్తున్నట్లు శనివారం డీసీవో ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ఆదివారం మండలంలోని ఊరుగొండలో పీఏసీఎస్ చైర్మన్ బొల్లు రాజు విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పీఏసీఎస్ పరిధిలో రైతులు తీసుకున్న రూ. 2లక్షల వరకు పంట రుణాలను మాఫీ చేస్తున్నట్లు ప్రకటించిందని గుర్తు చేశారు. ఈ క్రమంలోనే తాము తీసుకున్న పంట రుణాలు మాఫీ అవుతాయనే కారణంగా రెన్యూవల్ చేయించుకోలేక పోయామని తెలిపారు. తమ పంట రుణాలను రెన్యూవల్ చేయించుకోక పోవడాన్ని కారణంగా చూపిస్తూ పాలక వర్గాన్ని రద్దు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. పంట రుణాల మాఫీ విషయంలో మాట తప్పిన అధికార కాంగ్రెస్ ప్రభుత్వం పీఏసీఎస్ పాలక వర్గంపై చేపట్టిన చర్యలను తాము తవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశలో పీఏసీఎస్ డైరెక్టర్లు సంతోష్, శివరామయ్య, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.